క్లుప్తంగా

వాహనాల తనిఖీ



వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఆలుబాక గ్రామ శివారులో శనివారం వెంకటాపురం ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులు తారస పడితే వారి నుంచి పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరించి పంపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో పాటు తదితరులు ఉన్నారు.

పరామర్శ



ములుగు రూరల్: మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన హట్కర్ స్వరూప్‌సింగ్ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బహుజన సమాజ్ వాది పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జంపన్న శనివారం పరామర్శించారు. ఆయన వెంట పార్టీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు నరేష్‌కుమార్, విరబోయిన రాజేందర్, ముకేష్, అన్నం మోహన్, తదితరులు ఉన్నారు.

బియ్యం అందజేత



శాయంపేట : మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మాచర్ల సాంబయ్య పెద్ద కుమారుడు మాచర్ల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను ఎంపీటీసీ, ఉపసర్పంచ్ దైనంపల్లి జమునసుమన్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా క్వింటాల్ బియ్యాన్ని అందించారు. ఆయన వెంట నాయకులు గాజె రాజేందర్, కోల కిషన్, ఇమ్మిడిశెట్టి శ్రీనివాస్, ఎండి రాజ్‌మహ్మద్, శ్రీరామోజు ప్రదీప్‌కుమార్, తట్ల సాయి ఉన్నారు.

ఆరుగురిపై కేసు నమోదు



శాయంపేట : మండలంలో రోడ్లపై జులాయిగా తిరుగుతున్న ఆరుగురిపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై దేవేందర్ శనివారం తెలిపారు. మండల కేంద్రానికి చెందిన శివరాత్రి శివరాం, గోవింద్ సృజన్, భోగి అవినాష్, మాస్కుల రాజ్‌కుమార్, మారెపల్లి కార్తిక్, ఉప్పు విష్ణు స్థానిక జీవన్‌నగర్ కూడలి వద్ద శుక్రవారం అర్ధరాత్రి మద్యం సేవించి ద్విచక్రవాహనాల హారన్లు మోగిస్తూ న్యూసెన్స్ చేస్తుండగా పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా రెండు ద్విచక్ర వాహనాలతో పాటు ఆరుగురు వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. సదరు వ్యక్తులపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామ కూడలిలో యువకులు గుంపులుగా చేరి రోడ్డుపై వెళ్లే వారికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



మహదేవపూర్: మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన నిర్మిస్తున్న ఇంటిపై ప్రమాదవశాత్తు శనివారం విద్యుత్ తీగలు తగిలి షాక్ గురై వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. జాతీయ రహదారి పక్కన సయ్యద్ అఫ్జాల్ అనే వ్యక్తి మూడు అంతస్తుల భవనం నిర్మిస్తున్నాడు. ఈ భవన నిర్మాణానికి కూలీగా వచ్చిన సమ్మయ్య (60) కింది నుంచి ఇనుప పైపును అందుకునే క్రమంలో పైన ఉన్న విద్యుత్ తీగాలకు తగలడంతో షాక్‌గురై మృతి చెందాడు. అతడితో పాటు ఉన్న మేస్త్రి ఊదరి సాయిలుకు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడి భార్య శంకరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సమ్మయ్యకు ఒక్కడే కుమారుడు కాగా మూడు సంవత్సరాల క్రితం కాళేశ్వరం ప్రాజెక్టులో మెగ కంపెనీలో పనిచేస్తూ మృతి చెందాడు. అప్పుడు కుమారుడు, ఇప్పుడు భర్త చనిపోవడంతో దివ్యాంగురాలపై శంకరమ్మ ఒంటరిది అయింది.

ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా



ఎన్నికల ప్రచారంలో చందుపట్ల కీర్తిరెడ్డి



ఆజాంనగర్‌లో ఓటర్లతో మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

భూపాలపల్లి రూరల్: అమ్ముడుపోయే నాయకులను నమ్మకండని, ఒక సారి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను ఆదరిస్తే నిజాయితీగా ఏలాంటి అవీనితి లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా భూపాలపల్లి పట్టణంలోని టీటూ క్వార్టర్స్‌లలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ఇంటి ముందుకు వచ్చానని, ఓట్లేసి ఆశీర్వదిస్తే రుణపడి ఉంటానన్నారు. సింగరేణి కార్మికులకు ఇన్‌కం టాక్స్‌లో కట్ అయిన డబ్బులని తిరిగి ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా కేంద్రానికి ఇంజనీరింగ్, మైనింగ్ కళాశాలతో పాటు రైతులకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, రైల్వే కనెక్టివిటీని తెప్పిస్తామని కీర్తిరెడ్డి హామీచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ కంబాల రాజయ్య, భూపాలపల్లి అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రాంరెడ్డి, ఉపాధ్యక్షుడు కోరె సుధాకర్, నాయకులు ఊరటి మునిందర్, జోగుల కుమార్, బోరం రాజయ్య, సాయికుమార్, అల్లం కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో..

ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం భూపాలపల్లి మండలంలోని ఆజాంనగర్, రాంపూర్ గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు విష్ణు ఆధ్వర్యంలో గడపడగపకు బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి హాజరై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ఆయా గ్రామాల్లో పార్టీలో చేరిన యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె వెంట జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్ ఉన్నారు.

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన మురారి పవన్, వేములపల్లి భరత్, దాసరి నరేష్, జాలిగె శ్రావణ్, పిట్టల వెంకటేష్, ముల్కనూరి మోహన్, సాదు రవి శనివారం బీజేపీలో చేరారు. వారికి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి, అసెంబ్లీ కోకన్వీనర్ తాటికొండ రవికిరణ్, మండల అధ్యక్షుడు గడ్డం రమేష్, ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ ఉన్నారు.

అధికారంలోకి రాగానే రుణమాఫీ

- ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క



మల్లంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

ములుగు రూరల్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందని ఎమ్మెల్యే, ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క అన్నారు. శనివారం మండలంలోని మల్లంపల్లి, పందికుంట, రాంసింగ్‌తండాలలో ఆమె ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అంతకు ముందు మల్లంపల్లిలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నీళ్లు, నిధులు, నియమాకాల పేరుతో అధికారం చేపట్టి నిరుద్యోగులకు అన్యాయం చేశారని అన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి కేసీఆర్ తన ఇంట్లో అందరికి ఉద్యోగాలు కల్పించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, మండల అధ్యక్షుడు చాంద్‌పాషా, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, రామకృష్ణరెడ్డి, శ్యాంరావు, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మంగపేట: మీ అడ బిడ్డలా వస్తున్ననని ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. మండలంలో గిరిజనురులు, గిరిజనేతరులు తనకు రెండు కళ్లు లాంటి వారాని అన్నారు. ఎలాంటి అపద వచ్చిన అందరికి నేను అడబిడ్డగా అండగా ఉండి సహకరిస్తానని అన్నారు. కరోన సమయం నుంచి వరదలు వచ్చిన సమయంలో సైతం నియోజక వర్గ ప్రజలు తన కుటుంబ సభ్యులుగా అండగా ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, యానయ్య, పల్లికొండ యాదగిరి, కుమ్మారి రామి రెడ్డి ఉన్నారు.

ఎన్నికలకు ప్రజలు సహకరించాలి



మాట్లాడుతున్న ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

రేగొండ(కొత్తపల్లిగోరి): ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి ప్రజలంతా సహకరించాలని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దామరంచపల్లి, చిన్న కోడేపాక, విజ్జయ్యపల్లి, రాజక్కపల్లి, గోరికొత్తపల్లి, నిజాంపల్లి, గాంధీనగర్, కోనరావుపేట, వెంకటేశ్వర్లపల్లి, సుల్తాన్‌పూర్, జగ్గయ్యపేట, రామగుండాలపల్లి, చెంచుపల్లి, తిరుమలగిరి, రామన్నగూడెంతండా, జూబ్లీనగర్ గ్రామాలలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీలు అన్ని రంగాల్లో ముందుండాలి



పప్కాపురంలో దుస్తులు అందజేస్తున్న నిర్వాహకులు

ఏటూరునాగారం: ఆదివాసీలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని సికింద్రాబాద్ వివేకానందపురం లయన్స్ క్లబ్ డైరెక్టర్ పింగిలి నాగరాజు అన్నారు. శనివారం ఏటూరునాగారం మండలంలోని పప్కాపురం కొమురం భీం నగర్, తాడ్వాయి మండలంలోని మొండియాలతోగు, జలగలంచ గిరిజనులకు బ్లాంకెట్స్, దుస్తులు, యూనిఫాంలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివాసీ కేంద్రాలను సందర్శించి పిల్లలకు స్కూల్ యూనిఫామ్స్, దీపావళి సందర్భంగా నూతన వస్త్రాలను అందజేసినట్లు తెలిపారు. అనంతరం కొమురంభీం వారసులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ములుగు అటవీ ప్రాంతంలో తమ క్లబ్ గత ఎనిమిది సంవత్సరాలుగా రూ.లక్షల విలువ చేసే సేవా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు శైలజా నాయర్, మృదుల మోహన్, సురేఖ శ్రీరామ్, భావనా జైత్ర, హరబిందెర్ సింగ్, మారుతి ప్రసాద్, అమిత్ శర్మ, అజిత్‌నాయర్, చంద్రశేఖర్, దుర్గారావు, భుజాగుండ్ల మొగిలి పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

సాక్షి నెట్‌వర్క్: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు పార్టీల నాయకులు శనివారం ప్రచారం ముమ్మరం చేశారు. టేకుమట్ల మండలంలోని రాఘవాపూర్, గర్మిళ్లపల్లి, వెలిశాల, రామకిష్టాపూర్(వి), ద్వారకపేట, బూర్నపల్లి, వెంకట్రావుపల్లిలో, చిట్యాల మండలం కాల్వపల్లి, గిద్దెముత్తారం గ్రామాల్లో ఎమ్మెల్యే, భూపాలపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకరమణారెడ్డి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. అలాగే వాజేడు మండలంలో భద్రాచలం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఎన్నికల ప్రచారం చేశారు. అదే విధంగా గోవిందరావుపేట మండల కేంద్రంలో ములుగు బీజేపీ ఎమ్మెల్యే బీజేపి అభ్యర్థి అజ్మీర ప్రహ్లాద్ ప్రచారం చేశారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

డబ్బులు తిరిగి ఇవ్వండి..



మాట్లాడుతున్న బండారు రవికుమార్

వాజేడు: దళిత బంధు, బీసీ బంధు ఇప్పిస్తామని ప్రజల నుంచి వసూలు చేసిన డబ్బులను వడ్డీతో సహా తిరిగి ఇవ్వాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవి కుమార డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పాయ బాటలు గ్రామంలో శనివారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరుపేదలైన బడుగు, బలహీన జీవులు దళితులు, బీసీలను కూడా వదలకుండా వాజేడు, వెంకటాపురం(కె) మండలాల్లో వసూలు చేయడం హేయమైన చర్య అన్నారు. పేదలంత వడ్డీలకు డబ్బులు తెచ్చి కట్టారని వాటిని తిరిగి వడ్డీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సూడి కృష్ణారెడ్డి, సాంబశివరావు, దావూద్, రత్నం రాజేందర్, రఘుపతి, వాసు, రాములు, చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న పోలీసులు

గోవిందరావుపేట: రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ముందస్తు చర్యల్లో భాగంగా మండలంలోని గాంధీనగర్, పాపాయిపల్లి, దుంపెల్లిగూడెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పస్రా సీఐ శంకర్, ఎస్సై షేక్ మస్తాన్ పరిశీలించారు. ఈ క్రమంలో గతంలో పోలింగ్ సెంటర్స్‌లలో నిర్వహించిన ఎన్నికల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓటు హక్కును స్వచ్ఛందంగా, ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా వినియోగించుకోవాలని అన్నారు.

విశ్వరూప మహాసభకు తరలిన నాయకులు

జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మాదిగ విశ్వరూప సభకుతరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదిగ విశ్వరూప సభకు ప్రధాని నరేంద్రమోదీ రావడం ఆనందదాయకమన్నారు. ఇప్పటికైన ఈ సభలో ఏబీసీడీ వర్గీకరణ చేస్తామని తెలిపి వచ్చే చట్టసభల్లో బిల్లు పెట్టి వర్గీకరణ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



భూపాలపల్లి రూరల్: సభకు వెళ్తున్న నాయకులు



మల్హర్‌లో..



చిట్యాలలో..

అసత్య ప్రచారం సరికాదు



మాట్లాడుతున్న వెంకన్న

ములుగు: బీఆర్‌ఎస్ పార్టీకి ముదిరాజ్ మహాసభ ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టారని అసత్యపు ప్రచారం చేయడం సరికాదని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు, ములుగు బీఆర్‌ఎస్ నియోజకవర్గ సమన్వయ సభ్యుడు ఏర్ల వెంకన్న అన్నారు. ఈ మేరకు శనివారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్యపు ప్రచారం చేయడాన్ని సంఘం సభ్యులు నమ్మకూడదని సూచించారు. బీఆర్‌ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అధికార పార్టీలోకి చేరినట్లు తెలిపారు. మండలి వైస్ చైర్మన్‌గా బండా ప్రకాశ్‌కు బీఆర్‌ఎస్ పార్టీ సముచిత స్థానం కల్పించిందని అన్నారు. ఇష్టానుసారంగా ప్రచారం చేసేవారికి ఈ నెల 30న తరువాత తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ఆయన వెంట ముదిరాజ్ మహాసభ నాయకులు రాజు, రాజయ్య, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం..



నివాళులర్పిస్తున్న కాకులమర్రి లక్ష్మణ్ రావు

ములుగు రూరల్: ములుగు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త దయ్యాల మనోహర్ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు అన్నారు. శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోహర్ మృత దేహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి వచ్చి తిరుగు ప్రయాణంలో ద్విచక్రవాహనం అదుపు తప్పి మృతి చెందడం బాధాకరమని అన్నారు. బాధిత కుటుంబానికి పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని అన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు బాదం ప్రవాణ్‌కుమార్, వేల్పూరి సత్యనారాయణరావు, సర్పంచ్ సోమ పారిజాతం వెంకటస్వామి, గ్రామపార్టీ అధ్యక్షుడు రామారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం చూసి ఓటేయండి



నాగజ్యోతికి స్వాగతం పలుకుతున్న మహిళలు



ప్రచారం చేస్తున్న నాగజ్యోతి

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి

ఎస్‌ఎస్‌తాడ్వాయి: పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలను, సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటేయ్యాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని గ్రామాల్లో శనివారం నిర్వహించిన ప్రచారంలో నాగజ్యోతి మాట్లాడుతూ.. మీ ఇంటి అడబిడ్డగా వస్తున్నానని ఆదరించి గెలిపించాలన్నారు. మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావాలని అభివృద్ధి పాలన ముందుకు సాగుతుందన్నారు. రానున్న రోజుల్లో అందరికీ పోడు భూములకు పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తాన్నారు. తన తండ్రి ప్రభాకరన్న నిరుపేద రైతులతో పోడు కొట్టిస్తే సీఎం కేసీఆర్ వారికి పట్టాలు ఇచ్చారన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని మళ్లీ సీఎం కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మండలంలోని రంగాపూర్, వీరపూర్, బీరెల్లి, కామారం, ఆశన్నగూడా ఎల్లాపూర్, అంకంపల్లి, నర్సాపూర్, నర్సాపూర్, పంబపూర్, దమెరవాయి, కాటాపూర్, గంగారం, తాడ్వాయి, కామారం(పీటీ), కొండపర్తి గ్రామాల్లో నాగజ్యోతి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఘన స్వాతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, ఎంపీపీ వాణిశ్రీ, మేడారం జాతర మాజీ చైర్మన్లు రేగ నర్సయ్య, కొరెబెల్లి శివయ్య, సర్పంచ్ జాద చంద్రం, నూశెట్టి సరిత, ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, జీసీసీ డైరెక్టర్ పులుసం పురుషోత్తం, మాజీ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్‌రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారు సాంబయ్య, నాయకులు మంకిడి నర్సయ్య, సలేందర్ నాయకులు పాల్గొన్నారు.

షాపునకు రూ.20వేలు..?

- ఫైర్ దుకాణాల అనుమతులకు వసూళ్లు
- జిల్లాకేంద్రంలో 32 టపాకాయల దుకాణాలు ఏర్పాటు



జిల్లాకేంద్రంలో టపాకాయల దుకాణాలు

భూపాలపల్లి అర్బన్: దీపావళి పండుగను పురస్కరించుకొని జిల్లాకేంద్రంలో ఏర్పాటుచేసిన టపాకాయల దుకాణాల అనుమతుల కోసం అధికారులకు లంచాలు ఇవ్వాలంటూ ఓ దళారి దుకాణ దారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు తెలిసింది. జిల్లా కేంద్రంలోని వారసంతలో 32 దుకా ణాలను కనీస నిబంధనలు పాటించకుండా తడకలతో ఏర్పాటు చేశారు. కనీసం ఫైర్‌సెఫ్టీ చర్యలు కూడా పాటించడం లేదు. 30 దుకాణాల నుంచి ఒక దుకాణదారుడు ఒక్కొక్కరి నుంచి రూ.20వేల చొప్పున రూ.6లక్షల వరకు బలవంతంగా వసూలు చేసినట్లు తెలిసింది. ఫైర్‌సెఫ్టీ అధికారులు, పోలీసులు, మున్సిపాలిటీ, రెవెన్యూ అధికారులందరికీ లంచాలు ఇస్తేనే అనుమతులు వస్తామని వివరించినట్లు సమాచారం. అధికారులు సైతం నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన దుకాణాలకు కళ్లు మూసుకొని అనుమతులు ఇచ్చి నట్లు కనిపిస్తుంది. రూ.20వేలు ముందుగా చెల్లిస్తేనే దుకాణం ఏర్పాటు చేసుకోవాలని లేకుంటే అనుమతులు రాకుండా చేస్తామని మధ్యవర్తులు బెదిరించి వసూలు చేసినట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులను వివరణ కోరగా నిబంధనల ప్రకారమే అనుమతులు ఇచ్చామని, ఎవరి వద్ద నుంచి డబ్బులు తీసుకోలేదన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారితో అశోక్

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని చల్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ స్వగృహంలో గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన 150 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అధ్యక్షతన ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు చేరగా అశోక్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యాక్రమంలో చల్వాయి క్లస్టర్ ఇన్‌చార్జ్ తేళ్ల హరిప్రసాద్, బూత్ ఇన్‌చార్జ్ దేవరపల్లి మల్లారెడ్డి, ఎంపీటీసీ చాపల ఉమాదేవి, మాజీ సర్పంచ్ మేకల సుదర్శన్, పోషాల రాజు, వార్డు మెంబరు ముద్దసాని సమ్మక్క, సాయిబాబ పాల్గొన్నారు.